డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి: మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కార్పోరేటర్లు కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు గారు నాయకులు సాధు రమేష్ రెడ్డి గారు, పాలెపు వెంకటరమణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పివి రావు 19వ వర్ధంతి

కారేపల్లి కెరటం న్యూస్

సింగరేణి మండల కేంద్రంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు 19వ వర్ధంతిని ఆదివారం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన పివి రావు స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు సోమందల రాములు మాల మహానాడు జెండాని ఆవిష్కరించడం జరిగింది తలారి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఆనాడు ఐఏఎస్ గా ఉండి ఎస్సీలను విడదీసి పాలించే ప్రయత్నం

చేస్తున్నారని తన జాబుకు రిజైన్ చేసి మాల మహానాడు నామకరణం చేసి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగింది. ఈ పోరాటంలో తన ప్రాణాలను సైతం అర్పించడం జరిగింది అలాంటి గొప్ప నాయకుడికి ఈరోజు నివాళులు అర్పించడం ఎంతో బాధాకరం అని తన కుటుంబం సైతం వదులుకొని పోరాటాలు చేశారు. కావున వారికి జోహార్లు అర్పిస్తూ ఉన్నానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు పొక్కిలీ యుగంధర్, తులసి మొగ్గ శ్రీరాములు, సోమందుల నాగరాజు, మేదరి టోనీ, గేటు కారేపల్లి గ్రామ శాఖ నాయకులు కందుల సామేలు, తడికమల్ల వెంగయ్య, నందనూరి సురేష్ తొగర రమేష్, పప్పుల నిర్మల, సోమందుల వెంకటేశ్వర్లు, తోగర శ్రీను, రాంబాబు, చెవుల అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడి కృష్ణను పరామర్శించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం కెరటం న్యూస్

కాంగ్రెస్ పార్టీకి చిరకాలంగా సేవలందించి పార్టీలో అనేక పదవులు చేపట్టి ఎన్ని ఆటుపోటులు వచ్చినా పార్టీని వీడకుండా నిబద్ధతగల నాయకుడిగా పేరుపొందిన చిన్న నల్లబల్లి గ్రామానికి చెందిన కోడి కృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇంటికే పరిమితం కాగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు చిన్న నల్లబెల్లి గ్రామంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు హాజరైన సందర్భంగా కోడి కృష్ణ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు సమయానికి మందులు వాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. మీలాంటి సీనియర్ నాయకుల సూచనలు సలహాలు పార్టీకి ఎంతైనా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లంకా శ్రీనివాసరావు (అబ్బులు,) మట్ట వెంకటేశ్వరరావు(శివాజీ) పాయం వెంకటేష్ కుంజ శ్రీనివాస్ రావు, తోట రమేష్ కనితి సమ్మయ్య కోడి చంటి, లంక శివ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి

- **మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్**

దుమ్ముగూడెం కెరటం న్యూస్

త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయనున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. ఆదివారం భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ లో ఏర్పాటుచేసిన జాక్టో ముఖ్య కార్యకర్తల సమావేశం లో, గిరిజన అభ్యుదయ భవనంలోజరిగిన గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జనరల్ బాడీ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ ,వరంగల్ ,ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి జాక్టో(ఉపాధ్యాయ సంయుక్త కార్యచరణ సమితి)22 సంఘాల అభ్యర్థి పూల రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడాతూ..ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి జాక్టో అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఉపాధ్యాయులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత విద్యావ్యవస్థలో నెలకొని ఉన్న సి ఆర్ టి ల మినిమమ్ టైమ్స్ స్కేల్, రెగ్యులరైజేషన్ ను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని , గిరిజన సంక్షేమ శాఖలో ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ మాదిరిగా ఎంఈఓ, ఏటీడీఓ పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఎమ్మెల్సీ గా పనిచేసిన సమయంలో కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకి పది నెలలు జీతం ఇచ్చే సందర్భంలో 12 నెలల జీతాన్ని ఇప్పిచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాక్టో కో చైర్మన్ కల్లూరి జయ బాబు (ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు), రాష్ట్ర జాక్టో డిప్యూటీ సెక్రెటరీ జి రాములు (టి డబ్ల్యూ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), కారం సర్వేశ్వరరావు,జిల్లా అధ్యక్షులు (టి డబ్ల్యూ టి యు), కలం సత్యనారాయణ, హీరలాల్, లక్ష్మణ్, కారం గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పేదలకు చీరలు దుప్పట్లు ఇవ్వడం జరుగుతుంది. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సెయింట్ జోసఫ్ కో కేథడ్రల్ చర్చ్ విచారణ గురువులు శ్రీ తెలపనేని అంతోని ఈ యొక్క కార్యక్రమాన్ని ఖమ్మం పిఠాధిపతులు శ్రీ సగిలి ప్రకాష్ సూచన మేరకు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఫాదర్ అంతోని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేదలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా సహాయం చేయటం అనేది క్యాథలిక్ చర్చి నందు వస్తున్న సంప్రదాయం. ఏసు జన్మదిన నీ పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టటం చాలా ఆనందదాయకము అని పేర్కొన్నా రు. అదేవిధంగా దేవాది దేవుని యొక్క కృపావరాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రెక్టెడ్ ఫాదర్ గువ్వల ప్రవీణ్, కమిటీ సభ్యులు చర్చి పెద్దలు పాల్గొన్నారు.

తుంబూరు దయాకర్ రెడ్డి మనవడిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మనవడు (పెద్ద కూతురి కుమారుడు) అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నగరంలోని గొరిల్లాపార్క్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురాం రెడ్డి వెళ్లి.. దయాకర్ రెడ్డి గారు, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులతో కలిసి చిన్నారిని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్ననల్లబల్లిలో నూతన చర్చి ప్రారంభం

దుమ్ముగూడెం కెరటం న్యూస్

దుమ్మగూడెం, చిన్ననల్లబెల్లి గ్రామంలో క్రిస్టమస్ పర్వదినములలో భాగంగా క్రైస్తవ కూటమి వారి ఆత్మీయ ఆహ్వానముమేరకు చిన్న నల్లబల్లి గ్రామంలో నిర్మించిన నూతన మందిరము(చర్చ్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. సందర్భంగా మందిరము నిర్వాహకులు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ఆయనకు సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లంకా శ్రీనివాస రావు (అబ్బులు), మట్ట వెంకటేశ్వరరావు(శివాజీ) పాయం వెంకటేష్ కుంజ శ్రీనివాస్ రావు, తోట రమేష్ కనితి సమ్మయ్య కోడి చంటి, లంక శివ, శ్రీధర్,మందిరము కమిటీ నిర్వాహకులు క్రైస్తవ ఆత్మీయ కుటుంబాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.